విశాలాంధ్ర అనకాపల్లి
సోమవారం 1, ఏప్రిల్ 2024

మద్యం ప్రియులకు చుక్కెదురు

విశాలాంధ్ర - చోడవరం : చోడవరంలో మద్యం ప్రియులకు, మందు బాబులకు ఆదివారం చుక్కెదు రయ్యింది. పట్టణంలోని ప్రభుత్వ మద్యం దుకాణాల్లో మద్యం నిల్వ(స్టాక్) లేదని, చెబుతుండటంతో, మందుబాబులు ఆందోళన చెందుతున్నారు. అయితే విషయం ఏమిటంటే తక్కువ ధర మద్యం రూ.130, రూ.150, రూ.200లు సీసాలు లేవని, కేవలం రూ. 350 సీసాలు మాత్రమే ఉన్నాయిని చెప్పడంతో ఒకేసారి మందుబాబులు ఖంగు తిన్నారు. మద్యం కోసం దుకాణాల దగ్గర ఎగబడిన మందు బాబులు, ఇదంతా ఎలక్షన్ మహిమేనా అంటూ ప్రశ్నిస్తూ, ఆందోళనకు దిగారు. బహిరంగ, గొలుసు దుకాణాల వద్ద ఏ రేట్ మద్యం కావాలన్న దొరుకుతున్నప్పుడు, ప్రభుత్వ దుకాణాల్లో ఎందుకు దొరకదని, ఎన్నికలకు తక్కువ ధర మద్యం తరలించారా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

కామ్రేడ్ కోడుగంటి గోవిందరావును నేటి పాలకులు ఆదర్శంగా తీసుకోవాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : స్వాతంత్ర సమరయోధుడు, సిపిఐ మాజీ శాసన సభ్యులు కామ్రేడ్ కోడుగంటి గోవిందరావు 101వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దొరబాబు మాట్లాడుతూ. నేటి రాజకీయ నాయకులు కోడుగంటి గోవిందరావు ను ఆదర్శం గా తీసుకోవాలని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలన కి వ్యతిరేఖంగా జరిగిన పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపిన వ్యక్తి గోవిందరావు అని అన్నారు.సిపిఐ పార్టీ నుండి అనకాపల్లి నియోజిక వర్గానికి 4సార్లు శాసన సభ్యులు గా గెలిచి నీతివంతమైన సేవలు అందించిన మహనీయుడు గోవిందరావు నీ నేటి పాలకుల ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విశాఖ హక్కు - ఆంధ్రుల హక్కు అనే నినాదం తో జరిగే పోరాటంలో విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం రాజీనామా చేసిన గొప్ప పోరాట యోధుడు గా జిల్లా ప్రజలు కొనియాడుతున్నారు. నేటి పాలకులు పోరాడి సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయడానికి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. కూటమి ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ ఓట్లు కోసం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై మాయమాటలు, కట్టుకథలు చెప్పే పని ప్రారంభం చేశాడని విమర్శించారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై మోడీ ఆడుతున్న నాటకంలో పాత్రధారి బీజీపీ ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాజీ కౌన్సిలర్ తాకాసి వెంకటేశ్వరరావు, కోరీబిల్లి శంకరరావు, నారాలశెట్టి సత్యనారాయణ, విత్తనాల పోతురాజు, చిన్ని, వీరూ యదవ్, రమణ పాల్గొన్నారు.

ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కూటమి ప్రభుత్వం : ఉమ్మడి అభ్యర్థి అయ్యన్న

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం మండలం బయ్యవరం లో శంఖారావం కార్యక్రమం లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపీ ఉమ్మడి ఎం ఎల్ ఏ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ పథకాలను మహిళలకు వివరిస్తూ మహాశక్తి పథకం కింద వర్తించే మహిళలకు జిల్లాలో ఎక్కడికి వెళ్లినా ఉచిత బస్సు ప్రయాణం 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తారని అన్నారు. తల్లికి వందనం పథకం ఇంటిలో చదువుకున్న ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు సంవత్సరానికి 15 వేల రూపాయలు దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తారని అన్నారు. అంతే కాకుండా నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పిస్తూ జాబు వచ్చేవరకు నిరుద్యోగ భృతి కింద మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని అన్నారు. ప్రతి రైతుకు ఏటా 20వేల ఆర్థిక సహాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఆర్ వై పాత్రుడు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు మాజీ జడ్పిటిసి శేషుకుమార్ గిడుతూరు మాజీ సర్పంచ్ చినబాబు టిడిపి మండల కార్యదర్శి బుచ్చియనాయుడు బయ్యవరం మాజీ సర్పంచ్ లాలం వెంకటరమణ జంగాలపల్లి మాజీ సర్పంచ్ సింగంపల్లి రమణ మండల టిడిపి ఉపాధ్యక్షుడు చిరంజీవి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణధికారి స్వామి చిరంజీవి రాజు ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గోవింద లచ్చన్నపాలెం సర్పంచ్ పోతల రాంబాబు మండల టిడిపి నాయకులు సిద్ధ బత్తుల రమణ(శ్రీను)జీ ,జెడ్.గంగవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు దుంగల నారాయణ రావు, చిరంజీవిరాజు జమీందారు, వెంకీయపాలెం టిడిపి నాయకులు శ్రీను, మల్లవరం టిడిపి నాయకులు రామచంద్ర,బిజెపి మండల అధ్యక్షులు మర్రి నాయుడు రాచపల్లి టిడిపి నాయకులు జమీందారు జోగిపాత్రుడు, కొండల అగ్రహారం మాజీ ఎంపీటీసీ శంకర్రావు నర్సీపట్నం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కోసూరు శ్రీను, ,సింహాద్రి, రావన్నపాలెం మాజీ సర్పంచ్ తాతబాబు ముసిడి పాలెం టిడిపి నాయకులు శ్రీను, బిజెపి నాయకులు అడిగర్ల రాంబాబు, అనకాపల్లి ఆంజనేయులు, బయ్యవరం టీడీపీ నాయకులు గవిరెడ్డి రాజు, శ్రీరామ్ మూర్తి, లాలం వెంకటరమణ, మరియు కేవలం మీటింగు కోసం హైదరాబాదు నుండి వచ్చిన లాలం నాగభూషణం, లాలం గోవింద, లాలం రాజేష్, వంటాకుల మరిడియ నాయుడు , లాలం సత్తిబాబు, తో పాటు మధ్యప్రదేశ్ నుండి వచ్చిన లాలం శ్రీను లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ అభివృద్ధికి మద్దతు ఇవ్వండి

మనసాల భరత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జీవీఎంసీ 80వార్డులో కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం అంబే ద్కర్ నగర్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో అనకా పల్లి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ వారి సతీమణి నివేదిత పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్తూ మే 13 తారీకున జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ. సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. నేను ప్రచారానికి వెళ్తున్నప్పుడు ప్రజల నుంచి విశేష స్పందన లభించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివి నరసింహారావు, కంటపల్లె వెంకట్రావు, జి గణేష్, లోకేష్, కేయం నాయుడు, విల్లూరి శివసూరి, వేగి త్రినాథ్, కర్రీ రుద్రీ నాయుడు, బుద్ధ శ్రీను, 81 వ వార్డు అంబేద్కర్ నగర్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

సియం రమేష్ సమక్షంలో బీజేపీలో చేరిన వెంకటరావు

విశాలాంధ్ర - చీడికాడ : సీనియర్ నాయకులు యర్ర వెంకటరావు బిజెపిలో చేరడంతో నియోజకవర్గంలో పార్టీ బలపడుతుందని మాడు గుల నియోజకవర్గ కన్వీనర్ మేడపురెడ్డి శ్రీనివాస్ అన్నారు అనకాపల్లి నియోజకవర్గం బిజెపి ఎంపీ అభ్యర్థి సి ఏం రమేష్ సమక్షంలో అయన బిజెపిలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు మండల కేంద్రంలోని వెంకటరావు ఆధ్వర్యంలో ఆదివారం నాయకులతో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ గతంలో 20 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో సేవలు చేశానని రాష్ట్ర విభజన అనంతరం రాజకీయాలకు దూరంగా ఉన్నానన్నారు మండలంలో పార్టీ ఎటువంటి సమావేశాలు ఏర్పాటు చేసిన తను ముందుండి నడిపిస్తామన్నారు పార్టీ బలోపేతనికి తమ వంద కృషి చేస్తామన్నారు ఈకార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ రెడ్డి కొండబాబు మండల అధ్యక్షుడు పరువాడ మురళి పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : వైసీపీ అభ్యర్థుల గెలుపుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు కోరారు. వైసీపీ పార్టీ తరపున ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు పరిచయ కార్యక్రమం పాయకరావుపేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొల్ల బాబూరావు మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామరావు, ధనిశెట్టి బాబూరావు, వైసిపి జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయి బాబా, జెడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, ఇసరపు తాతారావు, జగతా శ్రీను, పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి సత్య మహేష్, చోడిపిల్లి శ్రీనివాస్, దేవవరపు రాజేష్ ఖన్నా, కొంకిపూడి రామకృష్ణ, సుందరలత, పల్లెల వెంకట్, యజ్జల సత్యనారాయణ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ పాలనలో వ్యవసాయ రంగం నిర్వీర్యం

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జీవీఎంసీ 80వ వార్డులో , చిన రామస్వామి కోవెల వద్ద టీడీపీ- జనసేన-బీజేపీ శ్రేణులతో కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమం ఆదివారం జరిగింది. పాత 23,24,25 మున్సిపల్ వార్డులలో మూడు పార్టీల శ్రేణులతో ఆత్మీయ సమావేశం టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు బిఎస్ఎన్ఎల్ జోగి నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొనదల రామకృష్ణ మాట్లాడుతూ దేశంలోనే కల్తీ మద్యం అమ్ముతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అని అన్నారు.వైకాపా పాలనలో రాష్ట్రం గంజాయి పరిశ్రమ కేంద్రంగా మారిందని ఆరోపించారు. భావితరాల భవిష్యత్తు కోసం యువత కూటమి పార్టీలకు అండగా ఉండాలి పిలుపునిచ్చారు. టీడీపీ- జనసేన-బీజేపీ సంయుక్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైకాపా తొలగించిన పేదల పింఛన్లను పునరుద్ధరిస్తాం అని హామీ ఇచ్చారు. సమావేశంలోమాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ , బీజేపీ నాయకులు సీఎం రమేష్ తనయుడు రిత్విక్, లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి,మారిశెట్టి భాస్కర రావు, మళ్ళ శ్రీను, టీడీపి నాయకులు బొడ్డేడ మురళీ, కర్రి మల్లేశ్వర రావు, కాండ్రేగుల రాజు, విల్లూరి హరి,కర్రి మహాలక్ష్మి నాయుడు, పీలా శివ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల టీడీపీ టిక్కెట్ గెలిచే వ్యక్తికి ఇవ్వాలంటూ 800, బైకుల, 2000 మందితో ర్యాలీ

విశాలాంధ్ర - దేవరాపల్లి : మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ పై పునరాలోచించి గెలిచే అభ్యర్థి కి టికెట్ ఇవ్వాలి అని మాడుగుల నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా ఆదివారం నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గం లో ర్యాలీల పరంపర కొనసాగుతుంది ఎనిమిది వందల పైగా ద్విచక్ర వాహనాలతో రెండు వేలమంది తెలుగు అన్నద మ్ములతో మాడుగుల మండలం మోదకొండమ్మ తల్లి గుడి దగ్గర నుండి చీడికాడ మండలం మీదుగా దేవరాపల్లి మండలం దేవరాపల్లి టౌన్ నుంచి ఆనందపురం నాలుగు రోడ్ల జనక్షన్ కలుపుకొని కె.కోటపాడు మండలం వరకు భారీ ఎత్తున ద్విచక్ర వాహనాల ర్యాలీ లో మాడుగుల గడ్డ రామానాయుడు అడ్డా నినాదంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం గెలిచే వ్యక్తి గవిరెడ్డి రామానాయుడు కు తెలుగు దేశం పార్టీ అదినేత చంద్రబాబు నాయుడు ఒకసారి అలోచించి టికెట్ రామానాయుడు ఇస్తే మాడుగుల నియోజకవర్గ తెలుగు ఆడపడుచులు, తెలుగు తమ్ములు అంతా ఎకదాటిపై నడిచి గెలిపించి తీరుతామన్నారు.ఈ ర్యాలీ లో నాలుగు మండలాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నేతలు,యువకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ నుండి జనసేనలోలోకి చేరికలు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : గవరపాలెం ప్రాంతంలో సుమారు 250 మంది యువకులు పట్టణ ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు కాండ్రేగుల జోగేంద్ర ఆధ్వర్యంలో వైసీపీకి గుడ్ బై చెప్పి ఆదివారం జనసేన పార్టీలో చేరారు. మాజీమంత్రి జనసేన టిడిపి బిజెపి అనకాపల్లి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ .అనకాపల్లి ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థి సీఎం రమేష్ తనయుడు రిత్విక్ ఆధ్వర్యంలో వీరు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి రామకృష్ణ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జై జనసేన జై పవన్ కళ్యాణ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమావేశ మందిరమైన మల్ల జగన్నాథం కళ్యాణమండపం జనసేన కార్యకర్తల నినాదాలు తో మారు మ్రోగింది. ముందుగా అనకాపల్లి పురవీధుల్లో కాండ్రేగుల జోగేంద్ర ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ జరిగింది. రామకృష్ణ స్వయంగా వాహనాన్ని నడిపి కార్యకర్తలను ఉత్తేజపరిచారు .ఈ సందర్భంగా జరిగిన సభలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు బీసేట్ట బాబ్జి తెలుగుదేశం నాయకులు సురేంద్ర బిజెపి నాయకులు కొణతాల అప్పలరాజు జనసేన నాయకులు దూలం గోపి, మల్ల శ్రీను తదితరులు పాల్గొని ప్రసంగించారు. బాబ్జి మాట్లాడుతూ. కొణతాల రామకృష్ణ నాయకత్వం కార్యకర్తలకు శ్రీరామ రక్ష అన్నారు. గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ. కొణతాల ను గెలిపించుకుంటే మంత్రి కావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల సునీల్.. దొడ్డి శ్రీను తో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.

నవోదయకు ఎంపికైన అయ్యన్న స్కూల్ విద్యార్థిని

విశాలాంధ్ర - కె.కోటపాడు : స్థానిక అయ్యన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని పూతిక సాయి శరణ్య విశాఖపట్నం కొమ్మాదిలో గల జవహర్ నవోదయ స్కూల్ లో ఆరవ తరగతి లో ప్రవేశానికి ఎంపికయ్యిందని అయ్యన్న విద్యా సంస్థల కరెస్పాండెంట్ డాక్టరు ఖాశీం తెలిపారు.ఈ ఏడాది జనవరిలో జరిగిన నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షలకు సంబంధించి ఆదివారం విడుదల చేసిన ఫలితాల్లో కె.కోటపాడు మండలంలో అయ్యన్న స్కూల్ నుండి సాయిశరణ్య ఉత్తీర్ణురాలయ్యి అడ్మిషన్ కు అర్హత పొందిందని ఆయన చెప్పారు.సాయి శరణ్య నవోదయకు ఎంపిక కావడం పట్ల స్కూల్ కరెస్పాండెంట్ డాక్టరు ఖాశీం,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

టీడీపీ హయాంలో బీసీలకు పెద్ద పేట

విశాలాంధ్ర - పాయకరావుపేట : బీసీలకు పెద్దపీట వేస్తూ పథకాలు అమలు చేసిన ఘనత టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కే దక్కిందని కూటమి అభ్యర్థి వంగలపూడి అనిత అన్నారు. మండలంలోని వెంకటనగరం, రాజానగరం, కొత్తూరు, శ్రీరాంపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల క్యాలెండర్లను పంపిణీ చేశారు. అనిత మాట్లాడుతూ టిడిపి హయాంలో ప్రవేశపెట్టిన పథకాలన్నీ వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో తనతోపాటు కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కి కూడా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, వంకా వెంకటరమణ, బొంది కాశీ విశ్వనాథ్, చిక్కాల శ్రీను, మల్లపురెడ్డి రమాకుమారి, పల్లా విలియం కేరి, వంక శివ, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : రానున్న ఎన్నికల్లో కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత లకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను కోరారు. పట్టణంలోని లింగాల తోట కాలనీలో ఇంటింటి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెక్కల గోవిందు, జూరెడ్డి ప్రసాద్, సూర సుబ్రహ్మణ్యం, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, చిరుకూరి పేర్రాజు, రాజాన ఆది, ముంజులూరు దుర్గ ప్రసాద్, నాగు, ఆచంట దొర తదితరులు పాల్గొన్నారు.

కేడీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో కేంద్ర బలగాలతో కవాతు

విశాలాంధ్ర - గొలుగొండ : గొలుగొండ మండలం కృష్ణ దేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల సిహెచ్ నాగపురం కృష్ణ దేవి పేట కొంగ సింగి చోద్యం లింగంపేట తదితర గ్రామాల్లో ఎస్సై ఎం ఉపేంద్ర ఆధ్వర్యంలో సి ఆర్ పి ఎఫ్ కేంద్ర బలగాలు ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు గుంపులు గుంపులుగా ఉండకూడదని అదేవిధంగా ఎవరు కూడా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండాలన్నారు ముఖ్యంగా ఓటర్లను ప్రలోభాలకు గురి చేయ కూడదని ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఫ్లాగ్ మార్చుకుని నిర్వహిస్తూ మైక్ ద్వారా ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

మాడుగుల టీడీపీలో ఆగని నిరసనలు

విశాలాంధ్ర - కే కోటపాడు : మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో నిరసన జ్వాలలు రోజురోజుకు అధికమవుతున్నాయి. వాటిని చల్లారించేందుకు అధిష్టానం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడుకు టిక్కెట్ కేటాయించే విషయంలో అధిష్టానం పునరాలోచించాలని కార్యకర్తలు రోడ్డెక్కి నినాదాలు చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే అధిష్టానం పైలా ప్రసాదరావును అభ్యర్థిగా ఖరారు చేస్తూ గ్రామాల్లో ప్రచారం చేసుకోమని సంకేతాలు ఇచ్చింది. దీంతో పైల గ్రామాలు తిరుగుతూ వైకాపాలో ఉన్న అసంతృప్తులను తెలుగుదేశం పార్టీలో చేరే కార్యక్రమాన్ని చురుకుగా చేస్తున్నారు. ఎన్నికల సమయం ఇంకా ఉన్నప్పటికీ అభ్యర్థి నియామకం పట్ల పునర్ ఆలోచించాలని గవిరెడ్డి అభిమానులు డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీలు చేపడుతున్నారు. ఆదివారం టిడిపి శ్రేణులు చేపట్టిన బైక్ ర్యాలీతో నియోజకవర్గం లో ఉన్న నాలుగు మండలాల్లో నిరసనలతో హోరెత్తించారు. లోకల్ ముద్దు నాన్ లోకల్ వద్దు అంటూ కే కోటపాడు లో చేపట్టిన నిరసన ర్యాలీ జనసంద్రంతో నిండిపోయింది. గెలిచే అభ్యర్థికే టిక్కెట్ ఇవ్వాలంటూ నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు. ఇప్పటికైనా నారా చంద్రబాబు నాయుడు పునరాలోచించి మాడుగుల టికెట్ రామానాయుడు కి ఇవ్వాల్సిందిగా కోరుతున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ కమిటీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి వలసలు

విశాలంధ్ర - అచ్యుతాపురం : స్థానిక పార్టీ కార్యాలయంలో యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు) , మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) సమక్షంలో ఆదివారం ఉద్దపాలెం గ్రామ యువత ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీని వీడి సుమారు 40 కుటుంబాలు వైసీపీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకి కృషి చేస్తామని ఎమ్మెల్యే కన్నబాబు రాజును అఖండ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక హక్కు సుబ్బారెడ్డికి లేదు

బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఉత్తరాంధ్ర సామంత రాజు వై.వి. సుబ్బారెడ్డికి చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని వైసీపీ పార్టీలో శాసనసభ ఎన్నికలకు 20 కోట్లు డిపాజిట్ చేయాలని ఎంపీ అభ్యర్థులు 100 కోట్ల నుండి 140 కోట్ల వరకు డిపాజిట్ చేసిన వరకే టిక్కెట్లు అని వైసిపి పార్టీ డబ్బున్న వారికి టికెట్లు అమ్ముకొని బడుగు బలహీన వర్గాల వారికి అతి పేదవారికి తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా ఎమ్మెల్సీలుగా చేసిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వై వి సుబ్బారెడ్డి పై విరుచుకుపడ్డారు. వైసిపి అధికారం లోకి వచ్చినప్పటి నుండి రెడ్డి సామాజిక వర్గానికి పెద్దపేట వేసి ప్రభుత్వంలో ఉన్న నామినేటెడ్ పోస్టులు ప్రాధాన్యత కలిగిన పోస్టులన్నీ కూడా జగన్ రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించుకున్నారని పేరుకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీసులని చెప్పుకున్న వైసీపీ ప్రభుత్వం ఆచరణలో బీసీలను మోసం చేస్తూ 56 కార్పొరేషన్ లో పెట్టి నిధులు విధులు లేకుండా 57 నెలల కాలం గడిపి ఇప్పుడు శాసనసభ పార్లమెంటు ఎన్నికల్లో కూడా రెడ్డి సామాజిక వర్గానికి అత్యధిక సీట్లను కేటాయించారని ఆరోపించారు. కోట్లకు పడగలెత్తిన ధనికులకు సీట్లు కేటాయించారని, ఉత్తరాంధ్ర ప్రజలను విశాఖ రాజధాని పేరుతో 400 కోట్లు ఖర్చు చేసి రిషికొండ ను బోడిగుండు చేసి పర్యటక శాఖ పేరుతో ముఖ్యమంత్రి కార్యాలయం అనే ప్రచారం చేసుకుని ప్రజాధనం దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర మాజీ సామంత రాజు విజయసాయిరెడ్డి భూకబ్జాలు దోపిడీలు హత్యలు మానభంగాలు ఘనతకిక్కారని, రెండవ సామంత రాజు వై వి సుబ్బారెడ్డి హయాంలో డ్రగ్స్ రాజధానిగా తయారుచేసి యువతను నట్టేట ముంచుతున్నారని వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఇటువంటి దుహంకారులకు రానున్న ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు వైసీపీకి గట్టి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వైసిపికి ఇవే చివరి ఎన్నికలని నాగ జగదీశ్ ఎద్దేవా చేశారు.

వైసీపీ గెలుపు కోసం కృషి చేయండి : అనకాపల్లి వైసీపీ ఎంపీ

అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు

విశాలాంధ్ర - యస్. రాయవరం : వచ్చే నెల జరిగే ఎన్నికల్లో వైసిపి గెలుపు కోసం కృషి చేయాలని అనకాపల్లి వైసీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఆదివారం మండలంలోని అడ్డరోడ్డు లో మండల వైసీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాపై నమ్మకంతో ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహనరెడ్డి అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించారని అన్నారు. ఎన్డీఏ తరపున చంద్రబాబు సూచన తో బడా వ్యాపార వేత్త ను కడప నుంచి తీసుకుని వచ్చారని అన్నారు. స్థానికంగా ఉన్న మనకు అవకాశం వచ్చిన సందర్భంగా గ్రామంలోని ప్రచారం చేయాలని సూచించారు. అలాగే పాయకరావుపేట వైసీపీ అభ్యర్థి కంబాల జోగులను కూడా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, వైసీపీ మండల అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, ఎంపిపి కోన లోవ లక్ష్మి, జడ్పిటిసి కాకర దేవి, వైసిపి జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు మాతా గురునాథరావు, పిఎసిఎస్ అధ్యక్షులు అల్లాడ నాగరాజు, రాము రాజు, హనుమంతరావు, వైసీపీ సీనియర్ నాయకులు మధు వర్మ, ఆదిమూర్తి, మండల వైసీపీ యువజన అధ్యక్షుడు వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.